ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 238 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 8 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## రెండేళ్లలో తెలంగాణ ప్రజాపాలన
# విజయమా? వైఫల్యమా?
### ప్రభుత్వం ముందున్న మార్గాలు ఏమిటి?

హైదరాబాద్,డిసెంబర్ 7 (ప్రభాత ఉదయం):

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకుంది.. 2023 డిసెంబర్ 7న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన 'ఆరు గ్యారంటీలు' మరియు 420 హామీలతో ప్రజల మనసులు ఆకర్షించుకుంది. ఇప్పుడు, 'ప్రజా పాలన విజయోత్సవాలు' మరియు 'తెలంగాణ రైజింగ్ 2047' గ్లోబల్ సమ్మిట్‌ల మధ్య, ఈ రెండేళ్ల పాలనను సమగ్రంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ అనుకూలతలు, వ్యతిరేకతలు, సవాళ్లు ఇవన్నీ పరిశీలిస్తే, తెలంగాణ భవిష్యత్తు దిశను మరింత స్పష్టంగా గమనించవచ్చు.**



**ప్రభుత్వ అనుకూలతలు**

ప్రజలకు పాలన ద్వారా సేవలను దగ్గర చేస్తూ,సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ

కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల హామీలను అమలు చేయడంలో గణనీయమైన ప్రయత్నాలు చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (మహిళా శక్తి పథకం) ద్వారా లక్షలాది మందికి ఆర్థిక భారం తగ్గించుకోవడానికి దోహదపడింది.

గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, రైతు భరోసా మరియు చేయూత పెన్షన్లు, ఇవి రోజువారీ అనేక జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు నివాసాలు కల్పించడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మెరుగుపరచడం ఆరోగ్య రంగంలో సానుకూల దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ ఉన్నాయి. యువత కోసం ఉద్యోగాల కల్పన దిశగా మెగా డిఎస్సీ నిర్వహించడం ద్వారా 60,000 నియామకాలు, మరో 40,000 ఉద్యోగాల భర్తీకి ప్రణాళిక ఇవి తెలంగాణ ఉద్యమం ఆశయాలకు కొంతమేరకు అనుగుణంగా నిలిచాయి అని చెప్పవచ్చు.

విద్యా రంగంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు అవకాశాలు పెరిగాయి. హైదరాబాద్ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదల, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, నిర్మాణ రంగంలో కొన్ని సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి.

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా పౌరుల ఫిర్యాదులు పరిష్కరించడం జరుగుతుంది. భూమి-ఎక్సైజ్-సాగునీటి రంగాల్లో నెలకొన్న అవినీతిపై చర్యలు తీసుకోవడం పాలనా పారదర్శకతకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత గా పరిగణించాలి.

ఈ విజయాలు, ప్రజల ఆకాంక్షలకు సమాధానంగా నిలిచి, ప్రభుత్వాన్ని 'ప్రజల దగ్గరగా' చేశాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

**ప్రభుత్వ వ్యతిరేకతలు**

ఆర్థిక మాయాజాలం, అమలు లోపాలు

కారణంగా ప్రభుత్వంపై విమర్శలు కూడా తక్కువేం కాదు. ఆర్థిక రంగంలో తీవ్రమైన పతనం ఒక ప్రధాన వ్యతిరేకత. 2014-2023 మధ్య రెవెన్యూ వసూళ్లు పెరిగినా, కాంగ్రెస్ పాలనలో 2024-25లో గ్రోత్ - 1.18%కి పడిపోయింది.

రెండేళ్లలో 2.5 లక్షల కోట్ల అప్పులు (గత 10 ఏళ్ల %దీ=ూ% అప్పు 3.48 లక్షల కోట్లు) ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మిగులు నుండి లోటు కి మార్చేసింది. జీఎస్ డిపి పెరుగుదల 12.7% నుండి 10%కి, తలసరి ఆదాయం 16.2% నుండి 9.61%కి పడిపోవడం ఆర్థిక మాయాజాలానికి సంకేతంగా భావించవచ్చు.

హామీల అమలులో లోపాలు మరో అతి పెద్ద విమర్శ. మైనారిటీలకు 4,000 కోట్ల బడ్జెట్, యువతకు 1,000 కోట్లు కేటాయింపు ఇవి కేవలం 'వాగ్దానాలు'గానే మిగిలాయి.

బిసి కోటా 42%కి పెంచినప్పటికీ, హైకోర్టు స్టే వల్ల అది కూడా అమలు కాకుండా ఆగిపోయింది.

హైదరాబాద్ రోడ్లు, ట్రాఫిక్, నీటిసరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పట్టణ ప్రజల్లో అసంతృప్తి పెరిగింది.

విద్యా రంగంలో 10,500 కోట్ల ఫీజు చెల్లింపులు ఆగిపోవడం వల్ల 2,500 కాలేజీలు మూసివేయబడ్డట్టు తెలుస్తోంది. అంతేకాకుండా

నేరాలు పెరగడం, భూమి బదలాయింపులలో అవినీతిపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు బిఆర్ ఎస్,,బీజేపీ పార్టీల నుండి 'ప్రజా వంచన' అనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ వైఫల్యాలు, ప్రభుత్వాన్ని 'గ్యారంటీ' పాలనా నుండి 'స్కామ్ లసర్కార్'గా మార్చేస్తున్నాయని విమర్శకులు అంటున్నారు.

**ప్రభుత్వం ముందు సవాళ్లు ఎన్నో:**

ఆర్థిక స్థిరత్వం, అమలు,

రెండేళ్లలో తెలంగాణ ఎదుర్కొన్న సవాళ్లు. ఆర్థిక ప్రగతే కాకుండా, పథకాల అమలు మరియు రాజకీయ ఒత్తిళ్లు కూడా ఉన్నాయి. అప్పులు 2.5 లక్షల కోట్లకు చేరడంతో, సంక్షేమ పథకాలు, వివిధ నిర్మాణ పథకాలకు నిధులు కేటాయించడం కష్టమవుతోంది.

ద్రవ్యోల్బణ వ్యతిరేకత(-1.16% అక్టోబర్ 2025లో) వల్ల డిమాండ్ తగ్గడం, పెరుగుతున్న అప్పులు ఇవి రాష్ట్ర వ్యవస్థను ఒత్తిడికి తీసుకువస్తున్నాయి. హిల్ట్ పాలసీ, జిహెచ్ఎంసి విస్తరణలో ఆలస్యాలు, బిసి సామాజిక న్యాయం అంశం అమలు లోపాలు ప్రజలను నిరాశ పరుస్తున్నాయి.

రాజకీయంగా, బిజెపి 'మహా ధర్నా'లు, బిఆర్ ఎస్'వంచన దినోత్సవాలు' పేరుతో విపక్ష పార్టీల నుండి నిరసనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికలు, 2047 విజన్ అమలు ఇవి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనున్నాయి. అంతేకాకుండా పర్యావరణం, ప్రకృతి వైపరీత్యాలు, ఉద్యోగాల భర్తీపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

రెండేళ్ల పాలన లో విజయాలు ఉన్నాయి, వైఫల్యాలు ఉన్నాయి,సవాళ్లు అనేకం ఎదురవుతున్నాయి. రేవంత్ రెడ్డి నాయకత్వం పార్టీలో ఐక్యత, ప్రజలతో సంబంధాలు ఇవి సానుకూల అంశాలు. కానీ ఆర్థిక స్థిరత్వం లేకుండా, పథకాల అమలు చేయడంలో బలహీనపడితే 'తెలంగాణ రైజింగ్' కేవలం స్లోగన్ గానే మిగిలిపోతుంది.

ప్రభుత్వం విపక్షాల, ప్రజల సూచనలు స్వీకరించి, పారదర్శకత, ఆర్థిక సంస్కరణలపై దృష్టి పెట్టాలి. తెలంగాణ ప్రజలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ప్రభుత్వానికి మద్దతు పలికి రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేయాలి. రెండేళ్లు ముగిసింది, ఇది మరో ఎనిమిది సంవత్సరాల ప్రజల పాలనగా మారాలి అదే తెలంగాణ ఆశ. ఎందుకంటే ప్రభుత్వాలు స్థిరంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఎలాంటి ప్రయత్నం చేసినా ప్రజలు స్వాగతిస్తారు, అక్కున చేర్చుకుంటారు. అలా ప్రజారంజకంగా పాలన సాగాలని, రానున్న రోజుల్లో తెలంగాణలో ఆర్థిక ప్రగతి రావాలని మనమూ ఆశిద్దాం.

## జాతి కోసం.. జనహితం కోసం..
### గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత ఉదయం)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. సోమ, మంగళవారాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న ఈ రెండు రోజుల సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవనున్న నేపథ్యంలో, సమ్మిట్ ప్రాంగణంతో పాటు నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ..మిగతా 2లో

## స్పీకర్‌కు హరీశ్ రావుకు ఘాటు లేఖ
### ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్
### స్పీకర్ రెండు సంవత్సరాల పాలన సందర్భంగా హరీష్ రావు లేఖ





హైదరాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీ నిర్వహణలో చోటుచేసుకున్న తీవ్రమైన వైఫల్యాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ స్పీకర్‌కు బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ ప్రతిష్టను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో జరుగుతున్న పొరపాట్లను ఎండగట్టారు. శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రూల్ 12 ప్రకారం సభా కార్యకలాపాలకు అవసరమైనన్ని రోజులు సభను నిర్వహించాల్సి ఉన్నా, అది జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే, సరైన కారణాలు లేకుండా సభను తరచుగా, హఠాత్తుగా వాయిదా వేయడం సభా సమయానికి సంబంధించిన రూల్ 13 తోపాటు వాయిదా పద్ధతులకు సంబంధించిన రూల్ 16 లకు విరుద్ధమని తెలిపారు. సభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సభ్యులకు ఉన్న ప్రధాన క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రూల్స్ 38 నుంచి 52, అదేవిధంగా రూల్స్ 53 నుంచి 62 వరకు ఉన్న నిబంధనలను పాటించడం లేదని అన్నారు. సభలో మంత్రుల నుంచి నేరుగా సమాధానం వచ్చే స్టార్డ్ క్వశ్చన్స్ చర్చకు రాకుండా చేస్తున్నారని, తద్వారా రూల్ 38 కల్పించిన ప్రశ్నల సమయ హక్కును కాలరాస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఒక ప్రశ్నకు సంబంధించి లోతుగా చర్చించేందుకు, ప్రభుత్వం నుండి స్పష్టత తీసుకునేందుకు సభ్యులకు ఉండే ..మిగతా 2లో

## తెలంగాణ దిశా దశను మార్చనున్న
# గ్లోబల్ సమ్మిట్
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్, డిసెంబర్ 7 (ప్రభాత ఉదయం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ తో తెలంగాణ రాష్ట్రం దిశ దిశ మారుతుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీర్ ఖాన్ పేట్ లో జరుగుతున్న సమ్మిట్ ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ ప్రపంచ స్థాయి సమ్మేళనంతో ప్రపంచ నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ చేరుతుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రెండేళ్ల పాలన, 2047 లక్ష్యంగా సాగుతున్న ప్రణాళికలు తదితరాలకు ఊతమిచ్చే విధంగా పెట్టుబడులు రానున్నాయని ..మిగతా 2లో

## గోవా నైట్‌క్లబ్‌లో
# భారీ అగ్నిప్రమాదం
### 25కు చేరిన మృతుల సంఖ్య

గోవా/ డిసెంబర్ 7 (ప్రభాత ఉదయం)



ఉత్తర గోవాలోని అర్పోరా గ్రామంలో శనివారం అర్ధరాత్రి (డిసెంబర్ 6) జరిగిన విషాద సంఘటనకు సంబంధించిన భయంకరమైన వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. నైట్‌క్లబ్ లోపల మంటలు చెలరేగి నిమిషాల్లోనే మొత్తం భవనాన్ని చుట్టుముట్టాయి. ఈ సంఘటనలో కనీసం 25 మంది ఉద్యోగులు మరణించారు. మంటలు ఎలా వేగంగా ..మిగతా 2లో

# స్పీకర్‌కు హరీశ్ రావుకు ఘాటు లేఖ

మొదటి పేజీ తరువాయి...

సప్లిమెంటరీ క్వశ్చన్స్ అవకాశాన్ని నిరాకరించడం, కుదించడం రూల్ 50 ప్రధాన ఉద్దేశానికి విఘాతం కలిగించడమేనని అన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే ప్రస్తావించే జీరో అవర్‌ను కూడా ప్రతిసారి కుదించడం సభా హక్కులను దెబ్బతీయడమేనని స్పష్టం చేశారు.

అంతేకాకుండా అన్ స్టార్డ్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోవడం.. రూల్ 39 ప్రకారం వీటికి లిఖితపూర్వక సమాధానాలు సభలో ప్రవేశపెట్టాలి. అలాగే రూల్ 41 ప్రకారం నిరీ౹త గడువులోగా సభ్యులకు ఆ సమాధానాలు అందజేయాలి. కానీ ఈ నిబంధనలను పాటించకపోవడం వల్ల సభ జవాబుదారీతనం లోపించిందని హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా అసెంబ్లీలో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని హరీష్ రావు అన్నారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం (రూల్ 196, 198) కమిటీలను కచ్చితంగా నియమించాల్సి ఉన్నా, ప్రభుత్వం ఆ పని చేయడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసినా, కమిటీల పని మాత్రం ఆగకూడదని రూల్ 227 స్పష్టంగా చెబుతోందని, కానీ అసలు కమిటీలే లేకపోవడం వల్ల ప్రభుత్వ పనితీరుపై పర్యవేక్షణే లేకుండా పోయిందని ఆయన తెలిపారు.

అలాగే, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ రాజీనామా చేసినప్పటికీ, ఆ కమిటీని తిరిగి ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. కమిటీల పని ఎప్పుడూ ఆగకూడదని, సమావేశాలకు సరిపడా సభ్యులు ఉండాలని రూల్స్ 199, 201 చెబుతున్నా.. వీటిని పట్టించుకోకపోవడం వల్ల కమిటీల వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ స్పీకర్ నియామకం జరగకపోవడం మరో ప్రధాన ఉల్లంఘన. రూల్ 8 ప్రకారం డిప్యూటీ స్పీకర్‌ను తప్పనిసరిగా ఎన్నుకోవాల్సి ఉంటుంది. సభలో సభ్యుల హక్కులను పరిరక్షించే ప్రివిలేజ్ కమిటీకి డిప్యూటీ స్పీకరే చైర్మన్‌గా వ్యవహరిస్తారు కాబట్టి, ఆ పదవి ఖాళీగా ఉండటం వల్ల కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. ఫలితంగా, సభ్యుల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అనేక ఫిర్యాదులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ఇది రూల్ 256 మరియు 257 లకు విరుద్ధమని స్పష్టం చేశారు.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడమే అత్యంత ఆందోళనకరమైన విషయమని హరీష్ రావు అసహనం వ్యక్తం చేశారు. శాసనసభ (ఫిరాయింపుల నిరోధక) నిబంధనలు-1986, ముఖ్యంగా రూల్స్ 3 నుండి 7 ప్రకారం.. విచారణ జరిపి, నోటీసులు జారీ చేసి త్వరితగతిన నిర౹యం తీసుకోవాల్సి ఉన్నా.. తీసుకోకపోవడం శోచనీయం. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2) కు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు.

గతంలో మణిపూర్ రాష్ట్రానికి చెందిన కైశం మేఘచంద్ర సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఫిరాయింపు పిటిషన్లపై నిరీ౹త గడువులోగా స్పీకర్ నిర౹యం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా హెచ్చరించినప్పటికీ, ఆ తీర్పును పట్టించుకోకపోవడం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్షణమే అసెంబ్లీ నిర్వహణలో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# జాతి కోసం.. జనహితం కోసం..

మొదటి పేజీ తరువాయి...

నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా తన సందేశాన్ని అందించారు. 'జాతి కోసం జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి గొప్ప కార్యాలు చేయాలంటేమహా సంకల్పం కావాలి సరిగ్గా రెండేళ్ల క్రితం నాకు ఆ ధైర్యం ఇచ్చితమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చి నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు. ఈ రెండేళ్ల ప్రస్థానంలో అనునిత్యం అహర్నిశలూ అవని పై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించాను. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం.ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతు ఇచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారరంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకత చేశాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. స్వేఛ సామాజిక న్యాయం, సమానత్వం మూల సిద్ధాంతంగా ముందుకు సాగుతున్నాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500 కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు.



లీకైన గ్యాస్ సిలిండర్

# గ్యాస్ సిలిండర్ లీకై ఓ మహిళకు తీవ్ర గాయాలు

బుద్వేల్, డిసెంబరు 7 (ప్రభాత ఉదయం) : ఆదివారం ఇంట్లో అందరు ఉండటంతో బిర్యాని ఒండుతున్న సమయంలో వంట గ్యాస్ సిలిండర్ లో లీకై మంటలు ఎగిసి పడి ఓ మహిళకు తీవ్ర గాయాలైనాయి. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్పల్లి న్యూ ఫ్రెండ్స్ కాలనీ లో మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. న్యూ ఫ్రెం డ్స్ కాలనీలో మాధవి ఠాకూర్ (55) కుటుంబం నివాసం ఉంటుంది. ఆమెకు భర్త లేదు. పిల్లలతో కలసి నివాసం ఉంటుంది. ఆదివారం కావడంతో వంట గది లో పెద్ద స్టవ్ ను క్రింద పెట్టి దానిపై బిర్యాని ఒండుతున్నారు. బిర్యాని కావడంతో క్రింద పెట్టిన పెద్ద స్టవ్ కు ఉన్న గ్యాస్ పైప్ ను తీసి ప్రతి రోజు తాము వంట చేసుకునే స్టవ్ కు పైపు ను అమర్చడానికి ప్రయత్నిస్తుం డగా, గ్యాస్ లీకైంది. ఈ సంఘటంలో మంటలు లేచి మాధవి ఠాకూర్ ముందు భాగంలో పూరి గా కాలింది. ఆ మంటలకు తటుకోలేక హాల్ లో ఉన్న తన కుమారుడు సన్నీ ని గట్టిగా పిలిచిం ది. వంట గదిలోకి అప్పుడే వెళ్లిన అమ్మ గటిగా పిలవడంతో ఏమైందోనని భయపడి అభిషేక్ సిం గ్ అలియాజ్ సన్నీ వంట గదిలోకి వెళ్లి చూడగా గ్యాస్ సిలిండర్ లీకై మంటలు ఎగసి పడుతున్నాయి. అవతలి పక్కన తల్లి మాధవి ఠాకూర్ ఉంది. అప్పటికే ఆమె కాలిన స్థితి లో ఉం ది. స్థానికుల సహకారంతో ఆమెను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. విషయాన్ని తెలుసుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రోరెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మాధవి ఠాకూర్ సంతోష్నగర్ లోని డీఆర్‌డీఓ అపోలో అసుపత్రిలో చికిత్స పొందుతుంది. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈ నెల 20న నిర్వహించనున్న వివేకానంద టాలెంట్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి

బుద్వేల్, డిసెంబరు 7 (ప్రభాత ఉదయం) : మైలార్ దేవుపల్లి పద్మశాలిపురం కు చెందిన శ్రీ రామక్రిష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20న పాఠశాల విద్యార్థులకు వివేకానంద టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సేవా సమితి సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనవచ్చున్నారు. గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5వేలు, తృతీయ బహుమతిగా రూ. 3 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.1000 చొప్పున 25 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష రాయదలచుకున్న విద్యార్థులు 7989224112, 9030373613 నెంబర్ కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.



## తెలంగాణ దిశా దశను మార్చనున్న

# గ్లోబల్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి...

అన్నారు ఇప్పటికే దేశ విదేశాలకు చెందిన 150 మంది అత్యంత ప్రముఖులు ఈ సమ్మిట్ లో పాల్గొనబోతున్నారని చెప్పారు రెండు రోజులపాటు జరిగే ఈ సమ్మేళనం కోసం విశేష రీతిలో ఏర్పాట్లు జరిగాయని ఆయన సంత ృప్తి వ్యక్తం చేశారు.

# గోవా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

వ్యాపించాయో, క్లబ్ మొత్తాన్ని పొగ, మంటలు చుట్టుముట్టాయని వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. సైరన్‌ల శబ్దం దూరం నుండి వినిపిస్తోంది. ప్రాథమిక దర్యాప్తులో గ్యాస్ సిలిండర్ పేలుడు వల్లే మంటలు చెలరేగాయని తేలిందని గోవా డీజీపీ అలోక్ కుమార్ తెలిపారు. ఈ సంఘటన అర్ధరాత్రి 12:04 గంటలకు జరిగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్‌లు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయని ఆయన తెలిపారు. మంటలను అదుపులోకి తెచ్చామని, మొత్తం 25మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన ప్రకటించారు. కాగా, 23 మ ృతదేహాలను వెలికితీశామని ఆయన తెలిపారు. దీనిపై వివరణాత్మక దర్యాప్తు జరుగుతోంది. మంటలు ఆరిన తర్వాత నైట్‌క్లబ్ భవనం కాలిపోయిన అవశేషాలను చూపించే మరో వీడియోను ాాచీ× విడుదల చేసింది. భవనం కిటికీలు, తలుపులు, లోపలి భాగం పూర్తిగా నల్లగా బూడిదగా మారాయి. రోమియో లేన్ ద్వారా బిర్చ్ అని



పిలువబడే ఈ క్లబ్ ఒక ప్రసిద్ధ పార్టీ ప్రదేశంగా పేరుంది.

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అర్ధరాత్రి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, "గోవా వంటి పర్యాటక రాష్ట్రానికి ఇది చాలా విషాదకరమైన సంఘటన. క్లబ్‌లో భద్రతా ప్రమాణాలు పాటించలేదని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అటువంటి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము" అని సీఎం అన్నారు. ప్రమాదంపై వివరణాత్మక దర్యాప్తు నిర్వహించి, అగ్నిప్రమాదానికి అసలు కారణం తెలుసుకుంటామని ఆయన అన్నారు. ప్రమాదంలో పర్యాటకులు ఎవరూ చనిపోలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు. మ ృతుల్లో ఎక్కువ మంది క్లబ్ లోపల పనిచేస్తున్న ఉద్యోగులే అని పోలీసులు తెలిపారు.

అర్పోరా నది బ్యాక్ వాటర్స్ దగ్గర ఉన్న నైట్ క్లబ్, బిర్చ్ బై రోమియో లేన్, ఇరుకైన లేన్ల ద్వారా మాత్రమే చేరుకోవచ్చు. ఇది ఒక ఐలాండ్ క్లబ్‌గా చెప్పుకున్నప్పటికీ, పరిమితంగా వచ్చిపోయేందుకు దారి ఉంది. ఇదే రెస్క్యూ ఆపరేషన్ సమయంలో పెద్ద అడ్డంకిగా మారాయి. అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి నేరుగా చేరుకోలేకపోయాయి. దాదాపు 400 మీటర్ల దూరంలో మోహరించాల్సి వచ్చిందని స్థానిక అధికారులు తెలిపారు.



నందు బ్యాటరీ షాపును ప్రారంభించిన మండముల పరమేశ్వర్ రెడ్డి

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి. ఎంపీ ఆర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) డిసెంబర్ 07 ( ప్రభాత ఉదయం ):- ఆదివారం మల్లాపూర్ మెయిన్ రోడ్డు లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పర్వతాలు ఏర్పాటు చేసిన నందు బ్యాటరీ షాపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఉపాధి రంగాల్లో రాణించాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, నెమలి అనిల్, ఎస్ వి కిట్టు, సీనియర్ నాయకులు దంటూరి రాజు, మెరుపుల బాలరాజ్, కోయగూర బాలరాజ్, జానీ భాయ్, శ్రీనివాస్, మనోహర్, సాయి, ప్రవీణ్, వినోద్, మధు, జయంత్, నాగ, ఫిరాజ్ పాల్గొన్నారు.




ఓల్డ్ ఆల్వాల్ ఇందిరాగాంధీ చౌరస్తాలో హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# యువత ఉపాధి రంగాలపై దృష్టి సారించాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 07 ( ప్రభాత ఉదయం ):- ఆదివారం ఓల్డ్ ఆల్వాల్ ఇందిరాగాంధీ చౌరస్తాలో నూతన మండి హెూటల్ నిర్వాహకులు సుశీల్ కుమార్ ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని నూతన హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సందీప్ వెంకటేష్ ఎమ్మెల్యే మాట్లాడుతూ శుభ్రత రుచి కరమైన ఆహారాన్ని అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు మండి చైనీస్ బిర్యాని వంటి రుచికరమైన ఆహారము అందించుట ధ్యేయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మమత, ఇందు వెంకీ, సందీప్ తో పాటు స్థానిక టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

# భక్తుల కోరికలు తీర్చే దైవంగా రామలింగేశ్వర స్వామి వెలుగొందుతున్నారు

### పొన్నం ప్రభాకర్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కీసర సర్కిల్, కీసరగుట్ట ) డిసెంబర్ 07 ( ప్రభాత ఉదయం ):- భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వెలుగొందుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రం అయిన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే దైవంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వెలుగొందుతున్నారని ఆయన తెలిపారు. మంత్రి వెంట డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తో పాటు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

# అందరూ కలిసికట్టుగా ఐక్యతతో పనిచేసే గ్రామ అభివృద్ధికి సాధ్యమవుతుంది





## నేను బలపరిచిన అభ్యర్థులను సర్పంచులు గా గెలిపించండి... గ్రామాభివృద్ధికి తోడ్పడండి

### సర్పంచుల గెలుపు బాట గ్రామ అభివృద్ధికి మలుపు బాట

### స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కె.టి దొడ్డి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7 (ప్రభాత ఉదయం)నేను బలపరిచిన అభ్యర్థులను సర్పంచులు గా గెలిపించండని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కె.టి దొడ్డి మండల పరిధిలోని గ్రామాలలో ఉ మిత్యాల , కొండాపురం, ఇర్కిచేడు గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే మా తరఫున బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలని కోరారు.గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే నేను బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి చెందాలంటే గ్రామ సర్పంచులు మనవాళ్లు గెలవాలన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి కె.టి దొడ్డి మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సి.సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్ పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయం దగ్గర ముస్లింలకు మసీదుల దగ్గర క్రిస్టియన్ల కు చర్చి దగ్గర కమిటీ హాల్ లను నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి తో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది ప్రభుత్వ అమలు పరిచిన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీల భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు సబ్సిడీ గ్యాస్, సిలిండర్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం అందించడం జరిగిందన్నారు.ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ధార మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయాలని ప్రభుత్వం మహిళలకు వివిధ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారు. అదేవిధంగా మండలానికి బస్సు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ కేంద్రం ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.భవిష్యత్తులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.మీ మీ గ్రామాలలో మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును నెల 11-12-2025 నాడు ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

**సర్పంచి అభ్యర్థులను గెలిపిద్దాం**

గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు నడిపిద్దా మన్నారు.ఈ కార్యక్రమంలో డిసీసీ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు శేఖర్ రెడ్డి , శ్రీధర్,రాజేష్, చంద్రశేఖర్, తిమ్మారెడ్డి, కురుమన్న శేఖర్ రెడ్డి, భగవంతు, మోతిలాల్, సూర్య నాయక్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు... ప్రజాస్వామ్య పునాది

### ఓటరు గా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలి

### పోస్టల్ బ్యాలట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రభాత ఉదయం): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల విధులు నిర్వహించనున్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి, రెండవ, మూడవ విడతలుగా జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబందించిన పోలింగ్ లో ఆయా మండలాల్లో ఓటరుగా నమోదై, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తాము ఓటరుగా నమోదైన సంబంధిత మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీఓ కార్యాలయం) లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు.మొదటి విడత పోలింగ్ వారికి డిసెంబర్ 9 న, రెండవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 12 న , మూడోవ విడత పోలింగ్ వారికి డిసెంబర్ 15 న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహిస్తారన్నారు.అన్ని మండలాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు, ఓటర్ల జాబితా, వార్డు నంబర్ వివరాలు తెలియజేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తెలియజేశారు.

# రవీంద్ర భారతిలో మొదటగా తెలంగాణ మహనీయుల విగ్రహాలు పెట్టాలి

### జనగామ జిల్లా కురుమ సంఘము ప్రధాన కార్యదర్శి, బిసి జేఏసి వర్కింగ్ కమిటీ మెంబర్ జాయ మల్లేష్ కురుమ



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన కురుమ ముద్దు బిడ్డ, జానపద ఒగ్గుకథ బ్రహ్మ డాక్టర్ చుక్క సత్తయ్య విగ్రహంతో పాటు తెలంగాణ మహనీయులు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ, గద్దర్ విగ్రహం, అందెశ్రీ మొదలైన మహనీయుల విగ్రహాలు మొదటగా రాష్ట్ర రాజధాని రవీంద్ర భారతిలో మొదటగా తెలంగాణ మహనీయుల విగ్రహాలు పెట్టాలని జనగామ జిల్లా కురుమ సంఘము ప్రధాన కార్యదర్శి, బిసి జేఏసి వర్కింగ్ కమిటీ మెంబర్ జాయ మల్లేష్ కురుమ ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర మహనీయుల విగ్రహాలు కాకుండా తెలంగాణేతర రాష్ట్రాల ప్రముఖుల విగ్రహాలు పెట్టడం సరి కాదని వెంటనే ఆ ఆలోచన మానుకొని తెలంగాణ రాష్ట్ర మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా రవీంద్ర భారతి డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి కృషి చేయాలని జాయ మల్లేష్ కురుమ డిమాండ్ చేశారు.




సాయి ఈశ్వర్ చారి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

# బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

బుద్వేల్, డిసెంబరు 7 (ప్రభాత ఉదయం): బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల అమలు సాధన కోసం తన ప్రాణాలను బలి ఇచ్చిన సాయి ఈశ్వర్ చారి చిత్ర పటానికి ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌రీడ చౌరస్తాలో బీజేపీ నాయకులు నివాళులర్పించారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై-శ్రీధర్, ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, కాడెం సుధాకర్, రావుల జగన్, పెంజర్ల వెంకట్ రెడ్డి ,జయానంద్ రెడ్డి, రమేశ్, అనురాధ, శ్రీకాంత్ చారి, మల్లేశ్ చారి, లక్ష్మీకాంత్ రెడ్డి , శివరాజ్ గౌడ్, బాలక్రిష్ణ, విజయ్, సతీశ్, రాంభూపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తగులబడిన ఓమ్నీ కారు

# పార్కు చేసిన కారులో మంటలు

**బుద్వేల్, డిసెంబరు 7 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ ఈశ్వర్ థియోటర్ సమీపంలో పార్కు చేసి ఉన్న ఓ ఓమ్నీ కారు ఆదివారం తగులబడిపోయింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... కొన్ని రోజులుగా ఈశ్వర్ థియోటర్ సమీపంలో ఓమ్ని కారు పార్కు చేసి ఉంది. ఆదివారం ఆ కారులో మంటలు చెలరేగి కాలిపోయింది. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందజేశారు.**

# రాజేంద్రనగర్‌లో ప్రారంభమైన క్రిస్మస్ సంబరాలు

బుద్వేల్, డిసెంబరు 7 (ప్రభాత ఉదయం). రాజేంద్రనగర్ సర్కిల్ లో క్రిస్మస్ సంబరాలు ప్రారంభమైనాయి. డిసెంబరు నెల మొదటి ఆదివారం కావడంతో హనుమాన్ నగర్ లోని కోనేటి ప్రార్థన మందిరంలో పాస్టరమ్మ సిస్టర్ ఎస్ యేసుమణి ఆధ్వర్యంలో చర్చికి చెందిన సీనియర్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రీస్తు పుట్టుక గురించి బైబిల్ సందేశాలను సిస్టర్ ఎస్ యేసుమణి అందజేశారు. క్రిస్మస్ పాటలు, కేక్ కటింగ్ లతో విశ్వాసులందరు సం బరాలు చేసుకున్నారు. సర్వ మానవాళి క్షేమం కోసం యేసయ్య నరవతారిగా, భూలోకంలో జన్మిం చారని గుర్తు చేసుకున్నారు.

**మన్నా చర్చిలో చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు :**

రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి అద్వర్యంలో చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చిన్నారులే పాటలు పాడి ఆరాధనను నడిపించి బైబిల్ సందేశాలను అందజేశారు. కన్నుల పండువగా చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు జరిగాయి.



హనుమాన్ నగర్ కోనేటి ప్రార్థన మందిరం లో జరిగిన సీనియర్ యూత్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న చర్చ్ పాస్టర్ సిస్టర్ ఎస్ యేసు మణి, సంఘ సభ్యులు

**ఈ నెల 8న రాజేంద్రనగర్ పాస్టర్స్ ప్యామిలీస్ క్రిస్మన్ వేడుకలు**

రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్వర్యంలో సోమవారం ఉదయం 9:30 గంటలకు గండిపేట్ మండలం హైదరాకోట్ హిమగిరినగర్ లో గల పెనుయేల్ గాస్పెల్ చర్చిలో పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నారు. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్ ఆధ్వర్యంలో జరుగనున్న ఈ వేడుకలలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తో పాటు క్రిస్మస్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బైబిల్ సందేశాలను జాషువా గుమ్మళ్ల మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ల అందజేయనున్నారు.



# దేహదారుఢ్యంతోనే ఆరోగ్యం

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ,డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): దేహదారుఢ్యంతోనే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం, కృషి డిఫెన్స్ కాలనీ, సింఫనీ కాలనీలలో 66 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ఆదివారం గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. నూతన కాలనీలలోనూ ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

# అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా రాజ్యాంగం పొందుపరిచారు



ఘట్కేసర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన బొక్క సంజీవరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 07 ( ప్రభాత ఉదయం): అంబేద్కర్ ఎన్నడూ ఒకే కులానికో, ఒకే వర్గానికో మేలు జరిగేలా ఆలోచించలేదు దేశంలో ఉన్న ప్రతీ పౌరుడికి ఉపయోగపడేలా రాజ్యాంగాన్ని రచించినందున అంబేద్కర్ అందరివాడు అయ్యాడని ఘట్కేసర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్కా సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమంలో భాగంగా ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 243వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొక్క సంజీవరెడ్డి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు కేవలం డిగ్రీ పూర్తి చేయడానికి ఎన్నో తిప్పలు పడుతున్నారని అన్నారు. ఒక్కసారి మనం అంబేద్కర్ జీవిత చరిత్రను చూసుకుంటే ఎప్పుడైతే అంటరాని తనం ఉన్న రోజుల్లో ఆయనను తరగతి గదిలోకి రానీయకుండా కేవలం గది బయట ఉంచి పాఠాలు చెప్తున్న ఎక్కడ కూడా విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఆ రోజుల్లోనే ఆయన 36 డిగ్రీలు పూర్తి చేసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కొందరు ఆయనను ఉన్నత విద్యకు దూరం చేయాలని చూసిన ఆయన అప్పట్లోనే లండన్ వంటి గొప్ప దేశాలలో న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించరని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి భారత దేశానికి వచ్చి ఎవరైతే పేద, పీడిత ప్రజలు అంటరాని తనం అనుభవిస్తున్నారో ఆ ప్రజలకోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు పీడిత ప్రజలకు దైవ సమానులుగా పూజింపబడ్డారన్నారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా మన దేశానికి మన దేశంలో ఉన్న అన్ని వర్గాలకు కులాలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన మహనీయులు భీమ్ రావు రాంజీ అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటితరం ప్రతీ ఒక్క విద్యార్థిని, విద్యార్థులు ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆ మహనీయుడిని మనం అందరం కూడా ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎంతటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. మనం అందరం కూడా ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుందన్నారు. అంబెద్కర్ ఆశించిన కుల నిర్మూలన కూడా జరగాలని ఆశిస్తూ జై భీం తెలుపుతున్న అన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కె.నర్సింగ్ రావు, జి.అంజయ్య, ఎం దామోధర్ రెడ్డి, బి మణికేతన్ రెడ్డి, కడప రవి, ఇ విష్ణు, డి శివ కృష్ణ, లలిత్ ప్రసాద్ రావు, కె నాగ దత్తు తదితరులు పాల్గొన్నారు.

## కానుకుంటలో జోరుగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



### ప్రచారంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): తొలి విడత పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రచారాలు జోరందుకున్నాయి. గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి ఇప్ప పెంటారెడ్డికి మద్దతుగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇప్ప పెంటారెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రజా పాలనతోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ఓటర్లకు వివరించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనని ప్రజలు కోరుకుంటున్నారని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి అభ్యర్థుల విజయానికి బాటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని చేరికలను బట్టి తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అప్పుడే అన్ని విధాల గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చలువతో వీడు కాలనీల సమస్యలకు పరిష్కారం లభించింది: డోలి రమేష్




మచ్చ బొల్లారం డివిజన్ లో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన డోలి రమేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 07 ( ప్రభాత ఉదయం ):- ఆదివారం అల్వాల్ సర్కిల్ పరిధి మచ్చ బొల్లారం డివిజన్ లో ఎంఈఎస్ కాలనీ నుండి 7 కాలనీలకు సంబంధించి డ్రైనేజీ పనుల కొరకు 4.5 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి డోలి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ లో ఎంఈఎస్ నుండి 7 కాలనీల లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉ ండేదన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే సమస్య పరిష్కారానికి 4.5 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7 కాలనీ వాసులు జగదీశ్ కుమార్, వెంకటేష్, విజయ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సతీశ్ రెడ్డి, రెడ్డి,వెంకటేష్ ,పూర్ణచందర్ స్థానిక నాయకులు పవన్ ,రాజేందర్, హరిత తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మహిళ ఆచూకీ కోసం పోలీసుల ప్రకటన



పటాన్ చెరు,డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): మృతి చెందిన మహిళ ఆచూకీ కోసం బొల్లారం పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎల్లమ్మ(45) అనే మహిళ భిక్షాటన చేస్తూ కల్లు తాగుతూ పుట్ పాత్ పైన పడుకునేది.గత మూడు రోజులు క్రితం బీరప్ప బస్తీలో నడుచుకుంటూ వెళ్ళుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోగా 108 లో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బొల్లారం సి ఐ రవిందర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.ఆమె ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నప్పుడు కొడుకు లింగమయ్య, తమ్ముడు తిరుపతయ్య అని చెప్పిందని అట్టి మృతురాలకు సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే బొల్లారం పోలీసులను సంప్రదించాలని ఆ ప్రకటనలో ఆయన కోరారు.




## తండ్రీ, కూతురుని బలితీసున్న రోడ్డు ప్రమాదం

### లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం



పటాన్ చెరు, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): రోడ్డు ప్రమాదం ఓ తండ్రీ కూతురి జీవితాన్ని బలితీసుకుంది. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి సమీపంలో ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం పాలయ్యారు. మేడ్చల్ నుంచి శ్రీశైలం, తిరుపతి అనే వ్యక్తుల కుటుంబ సభ్యులు ఏడు మంది తిరుపతికి కారులో బయలుదేరారు. పాటి సమీపంలోని అవుటర్ రింగు రోడ్డుపై శనివారం అర్ధరాత్రి లారీ డ్రైవర్ చేసిన తప్పిదంతో కారణంగా ఈ ప్రమాదం జరిగింది. లారీ ప్రయాణిస్తున్న వరుస నుంచి ఒక్కసారిగా వేరే వరస లోకి రావడంతో వారు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మల్కాజ్ గిరికి చెందిన శ్రీశైలం కూతురు సుభిక్ష మృతి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలకు గురైన శ్రీశైలంతో పాటు ఇద్దరిని యశోద ఆస్పత్రికి తరలించగా శ్రీశైలం (40) మృతి చెందాడు. మరో ముగ్గురిని బీరంగూడలోని పనేషియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బీడీఎల్ బానూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను అసెంబ్లీలో చర్చిస్తా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 07 ( ప్రభాత ఉదయం):- ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుల డాక్టర్. ఛీమ. డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి పరిధిలోని అల్వాల్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని తెలంగాణ ఉద్యమకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యమ ఉద్యకారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్థావిస్తానని, అదేవిదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలసి %జూ%చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బి. ఆర్. ఎస్. పార్టీ ఇంచార్జి బద్దం పరశురం రెడ్డి, పాటోళ్ల సురేందర్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, పుట్నాల కృష్ణ, సుధీర్, శోభన్, చంద్రశేఖర్, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, బంగారు మల్లేష్ చారి, రషీష్, దయానంద్, శివ కుమార్, జగన్ యాదవ్, వీర స్వామి, కొండా స్వామి, దశరాదు గుప్తా, మురళి యాదవ్, రాజ్ గౌడ్, ఇంద్ర కుమార్, సంజీవ్ రెడ్డి,బి.జె పి. నాయకులు అజయ్ రెడ్డి, మహేష్, జమ మహేందర్ ఉద్యకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఊట్లలో వైభవంగా మహా పడిపూజ

పటాన్ చెరు, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): ఊట్ల అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ వైభవంగా జరిగింది. జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్లలో శ్రీకాంత్ కులకర్ణి ఆధ్వర్యంలో కలశపూజ మహా హారతి, 18 మెట్ల పడి పూజ కన్నుల పండుగగా నిర్వహించారు. కపిల్ భజన బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు అందరిని అలరించాయి. మహా పడిపూజకు ఊట్ల అయ్యప్ప స్వాములతో పాటు జిన్నారం, కొడకంచి, సోలక్ పల్లి, మంగంపేట, బొంతపల్లి, వావిలాల, అన్నారం, మాదారం, లక్ష్మీపతి గూడెం, నల్తూరు, అండూరు తదితర చుట్టుపక్కల గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు భక్తులు పడి పూజ పాల్గొన్నారు. మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కే ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నాగేందర్ గౌడ్, వీరయ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్‌లో బొల్లారం పబ్లిక్ స్కూల్ విద్యార్థుల జయకేతనం




పటాన్ చెరు, డిసెంబర్ 8 (ప్రభాత ఉదయం): పటాన్ చెరు లో ముగిసిన స్పోర్ట్స్ మీట్ లో బొల్లారం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. ఈ నెల 4 నుంచి 6 వరకు పి ఆర్ ఎస్స ఎం ఎ(ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యం లో పటాన్ చెరు మైత్రి గ్రౌండ్స్ లో జరిగిన ఆటల పోటీలలో బొల్లారం పబ్లిక్ స్కూల్ సీనియర్ బాలికల కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతి, జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో ద్వితీయ బహుమతి, సీనియర్ బాలుర షార్ట్ పుట్ పోటిలలో ప్రథమ బహుమతి సాధించారు. పటాన్ చెరు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ సి.అంజి రెడ్డి, స్టేట్ టిఆర్ ఎస్ ఎం ఎ కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, పి ఆర్ ఎస్ ఎం ఎ ప్రెసిడెంట్ సాయితేజ, నాయకుల చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో క్రీడా శిక్షకులు జశ్వంత్, రమ్య,ఆస్టిన్, కవిత, బొల్లారం పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ ప్రభు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608